అభినవసరస్వతి.

[illegible] మాసపత్రిక.

అష్టావధాని జనపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 9 } 1917 సం॥ డిశంబరు { సంచిక 12

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 సాధారణులకు 3 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

పోషకులు.

1 రాజా వాసిరెడ్డిచంద్రమౌళీశ్వరప్రసాదు బహాదరుమన్నెసుల్తాన్ గారు, ముక్త్యాల

2 రాజానారయప్పారావు సింహాద్రప్పారావు బహదరు జమీందార్లు, నూజవీడు.

3 రామసింగుగారు వెల్లుట్ల హాపురపు సంస్థానము మేనేజరు, వెల్లుట్ల.

4 జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు కారంచేడు

5 అల్లాడి లక్ష్మణరావుగారు కరణం జంగపల్లి.

6 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు ముక్తాదారు చోళ్లేరు.

7 అనంతరెడ్డి దేశాయిగారు పోతారెడ్డిపేట.

8 రంగావఝ్ఝుల హనుమయ్యగారు జిల్లాకోర్టు వకీలు, గుంటూరు.

సహాయులు.

1 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజజంపాడు.

2 చివుకుల అప్పయ్యశాస్త్రిగారు, సికింద్రాబాదు

3 రాయప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసు సబిన్స్పెక్టరు. దాచేపల్లి.

4 కాకుమాను హనుమయ్యగారు నర్సారావుపేట.

5 రాజా పరాంకుశరావు దేశముఖుగారు, యాదవరము.

6 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు నరసారావుపేట.

7 మల్లాది రామయ్యగారు, చింతపల్లిదొరస్వామి సంస్థానం గుంటూరు.

8 వెంకట నారసింహారెడ్డి దేశముఖుగారు మిడిదొడ్డి.

9 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి.

10 హాజీబు వెంకటరామారావుగారు వకీలు సిరిసిళ్ల

11 నరసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద.

12 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి.

13 తూము నరసింహారావుగారు కట్టెంపూడి.

14 చేకుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమిదీపురం.

15 వీరశాయుల రామారావు దేశముఖుగారు రాయగిరి.

16 తొర్లకొండ హనుమంతరెడ్డిగారు [illegible] దారు, యల్లారెడ్డిపల్లె

17 శివపురపు వీరభద్రపాలయ్యాజీగారు, సికింద్రాబాదా.

18 శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు తహశీలుదారు జెగిత్యాల.

19 రాఘవరపు గజరాజుగారు, మాలపేట.

20 జూలూరి వెంకటరత్నంగారు వకీలు, గుంటూరు.

21 నారపరాజు వెంకట లక్ష్మీనృసింహారావు దేశముఖుగారు. తమ్మవరం

22 వెలమకన్ని [illegible] గారు అద్దూర్లువివారు.

23 [illegible]

24 తూము రామానుజారావుగారు కట్టెంపూడి.

25 పాములపాటి సుబ్బయ్యగారు, విశేషమునసబు,నిడుబ్రోలు.

అభినవసరస్వతి.

సంపుటము 9 | జానపాదు పింగళ సం॥ మార్గశిర మాసము. | సంచిక—12

స్వవిషయము.

కలియుగాబ్దముల సంఖ్య క్రమముగా నధికమగుచున్నది. కావున ననేకష్టములు మెండైనవి ధర్మము తగ్గిపోయినది. పాపము బహుళమైనది. జనులు వర్ణాశ్రమధర్మముల వదల మొదలిడిరి పూర్ణాయుష్కులు పూర్ణానుస్వారమైరి. అల్పాయుష్కు లధికమైరి. ప్రజాసృష్టి బాగుగసాగె. ప్రజానష్టికిని బహుకారణము లేర్పడియె. పంటలు తక్కువయ్యె. మేఘములు సకాలమున వర్షింపకుండె. ప్రభువులకుం బరస్పరవైషమ్యములు ప్రబలిపోయె సంగరములు సమకూరె. కురుపాండవయుద్ధమును మఱపించె. రామరావణయుద్ధముకంటె భీమమయ్యె. ఏండ్లు కేండ్లు గడచుచుండె. ధర్మయుద్ధము తప్పిపోయె. దొంగయుద్ధము తోడయ్యె. పడవలు నశునవయ్యె. ఇండియాకెక్కువసౌఖ్యమును గల్పించిన యింగ్లీషువారు సర్వదా జర్మనుదుష్ప్రయత్నములకుం బ్రతిక్రియ నాలోచింపవలసినవారైరి. కావుననే మనకు నవీనసౌఖ్యములు లేవనవలసివచ్చె. క్రొత్తవస్తువుల రాక యుత్తదయ్యె. ప్రతివస్తువును బంగారమయ్యె. సామాన్యులు కుటుంబమును భరించుకొనుటయే సంశయగ్రస్తమయ్యె. ధరలు మూడునాలుగురెట్లు పెరిఁగె రెండు మూడురూపాయలకువచ్చు కాగితపురీము పదిపదునొకండు రూపాయలయ్యె. అదియును గాలమునకుదొరకుట కడుఁగష్టమయ్యె. ఒకపర్యాయమే తెప్పించుకొనుట కొద్దిసమృద్ధిగాఁ బైక ముండదాయె చదువరులకుఁ జందాలిచ్చుట కష్టముగాఁ జొచ్చె. వీపీలుపంపినఁ దిరిగివచ్చెడివి యెక్కువ. పైకమువచ్చెడివి తక్కువ. చందాలురానిచోట్లకు స్వయముగనేగి సాధించుకొనుటకు స్వశరీతాపము లసంఖ్యాకములు. వచ్చినకొడుకు సర్వదా స్వాంతమును సంత్యజింపఁడు. సంతానమువలనిదుఃఖము సంవత్సరమునకొకటి సంభవించెడు. నష్టసంతతికైనను నవమాసములు నిండవు. తత్పరిహారమునకై పడుపాట్లనేకములు. అంగన నాస్పత్రిలో వసింపఁజేసితి. డాక్టరులుచెప్పినట్లు డబ్బు వెచ్చించితి. అందువలనిఫల మావంతయుఁ గానరాదు. చివరకు—స్త్రీజనులుచెప్పెడిమాటలకే చెవియి

చ్చితి పడరానిపాట్లు పడుచుంటిని. పరమేశ్వరుని బ్రార్థించుచుంటిని. ఇది యిట్లుండనతివృష్ట్యనావృష్టికీటకోపద్రవములవలనభూములుసరిగాఫలింపమిని లేమిడికూడసంప్రాప్తము. వర్షాశనప్రాతలగువసుమతీశులదర్శించివచ్చుటకునువలనుపడదు. అందువలననిజాము రాజ్యమందలిచందాలు నిరిటివి యీయేటివి బాకీపడియుండె. ఇరువదిముప్పదిరూపాయలవ్యయముతోఁ జందాదారులకుఁ బంపుచుండెడిసంచిక లేఁబదియఱువదిరూపాయలవ్యయముతోఁగాని పంపవీలుకాదు. కనుక నే కాలమునకు సంచికలుపనుప లేకుంటిని. ఈ హేతువులవలన నిఁకఁగొంతకాల మీషద్వైషమ్యముగఁ బత్రికఁబంపుట కెల్లరుఁ సహింతురుగాక. చందాలు సత్వరంబుగఁ బంపుదురుగాక. లేనిచోఁ బంపినవీపీలనైన పరిగ్రహింతురుగాక పత్రిక నొకకొంతకాలము పాలింతురుగాక.

జి. యస్. బి. సరస్వతీస్వామి

అనుపేరుతో నొకసన్యాసి కొల్లూరు కూచపూడి మొదలగు గ్రామములకు వచ్చి స్త్రీశూద్రులకు వేదాధికారమున్నదని చెప్పుచుఁ బిల్లలంగూడఁ గనిన పెద్దపెద్దశూద్రులకుఁ బ్రకృత ముకసయునవివాహాము సంస్కారములఁ జేయించుచున్నవాఁడు. ఇందులకుఁ బ్రసిద్ధమము కూనపులి పూర్ణయ్యశాస్త్రిగారు మున్నగు విద్వాంసులు ప్రతివాదమొనరింప ననవసరవు షరతులతో సభాముఖమున సరియగు వాద మొనరింపక యేగియుఁ దనచేఁ దత్పండితులు జితులైనట్లు కరపత్రములం బ్రకటించుటయేకాక యజ్ఞానతిమిరభాస్కరమని యొక యప్రమాణగ్రంథముఁగూడ నచ్చొత్తించెను. ఇటీవల శివపురపు పీరభద్రపాకయాజిగారు కూచపూడిలోఁ దత్సన్యాసితో సమావేశమొనరించి వాగ్బంధమొనరించెను. తద్వాస్తవస్థితియంతయుఁ దగుదృష్టాంతములతో రాఁబోవుసంచికయందుఁ బ్రకటింతుము. పలుదినములనుండియు బ్రాహ్మణ్యమునుగూర్చి పాటుపడెడి కమసాలులును నిప్పుడిప్పుడిందుల కిచ్చగించెడి కొందఱు కమ్మనాయకులును తమ్మనుకులపైఁ బ్రతిఘటించెడి సన్యాసులతో సహగమనమొనరించుచు సాయపడుచున్నవారు పడుదురుగాక. వేదపురుషుఁడుమాత్రము విప్రజనుల విడువఁజాలఁడు. అవరజుల నంటఁబోఁడు.

——:(o):——

క॥ పూనుకొని ప్రిపుగోరిన
వానిం బగనైనఁ బ్రోవవలెననియును గా
దే? నుడివెడిఁ దొలిజదువులు
ఏనీవాఁడ, నను నెట్టులేలెదొ తబిసీ!॥ 171

క॥ నిను నెమ్మది నమ్మితి నిం
కను నీయానతియె నాదుకల్మి, ననుం బా
లనుముంతో నీటముంతువొ
పెనిచితి, తిన విసము పంపొ పెట్టుము జోగీ!॥ 172

మ॥ అనుచున్ వేఁడుచు జోగికాళ్లపయిఁ బ్రోయాల్ బిడ్డఁడుం దానుదూ
లినడెందంబులతోడ వ్రాలుటయు నట్లే కొంతసేపూరకుం
డి నెనర్పూనుచు లేవనెత్తి కడకంటిన్ ఱేఁడు మేలైననాఁ
డని యగ్గించుచు నిట్లనెం దబిసిమిన్నాఱేనితో నెమ్మిగాన్ ॥ 173

తే॥ నీవొనర్చినదోసంబు నిన్నెతట్టు
తబిసివాఁడను, బేరల్క తగదునాకు
విన్నవోయిన నీమోము తెన్నుఁజూడ
నెనరు నాకొదవెను లెమ్ము నిన్నుఁగాతు॥ 174

ఆ॥ గొప్పఱేఁడవగుటఁ దప్పులమన్నించి
కాచినాఁడనిన్ను గారవమున
ఇంకనైననిన్ను నెద్దిచేయఁగఁబంతు
దానిఁజేయవలయుఁ దగదునాక॥ 175

చ॥ "ఒడయఁడ! నాకొమారితలు నొప్పులకుప్పలు, నీటుకత్తెలున్
బెడఁగుహొయల్గలారు, పలువిద్దెలునేర్చినజాణలట్టి యీ
వెలఁదుల నీకొసంగెదను, వీరిని బెండిలియాడి యిచ్చమై"
వెడవిలుకాని తుళ్ళిపడుపెంకితనమ్మడఁగించు నేర్పునన్॥ 176

క॥ నానుడులఁ ద్రోసివేయక
ఈనెలఁతల కేలువట్టిదేనియు నీమై

పూను విరిపేర్లు వాడమి
కేనే పూచీ యనంగ నిఁక నడలేలా॥ 177

క॥ నీదు పలుకడను దెలియఁగ
ఈదారిం ద్రొక్కితినని యెంచకు నిక్కం
బేఁ దెల్పునట్లు చేయుట
నాదెసఁ గడుబత్తితోడ నడచుటయు చుమీ" 178

క॥ అసియిటులఁ బల్కు జడదా
ల్పునుదువు లలుగులును బోలెఁ బొనుచుచుఁ జెప్రఁగ్
జన వెల్లదనము మేనిని
బెనఁగొనఁ దల్లడిలు చెదకు బీతు దొరకొనఁగ్॥ 179

తే॥ కల్లజడదాల్పితఁడు, టక్కుకడలి నన్ను
ముంచి నొప్పించ కిటనుండి పోవనీఁడు
నేనుగన్నట్టి చెడుకల నిజముగాక
పొల్లువోవునె, తప్పునే బొమ్మవ్రాఁత॥ 180

తే॥ అనుకొనుచుఁ దబిసిఁగని యిట్లనియె తేఁడు
"రాచపాడిని దిగనాడి నీచురాండ్ర
ముట్టఁగూడనివారల నెట్టులిట్టి
మాలెతలఁ బెండ్లియాడు (దు, మంచిదె యిది)॥ 181

క॥ ఎఱుఁగవె నాయము లెల్లను
మఱవకుఁడని నేఁటిసరికి మాబోటులకున్
గఱపెదరు మీరకాగే
అరనిముసములోన నిట్టులాడుటచను నే" 182

సీ॥ అనపుడు నేలదాల్పుని నల్కతోఁ జూచి
జోగియిట్లనుఁ గనుల్ జెగురింప
"బిడ్డయే యేల్బడి వెనుక తేఁపులకని
పాఱిమిన్కులాఁడు నప్పాటవిశమె

అటుల తేఁడులు బిత్తనందుట నిక్కంబు
గాన నాయానతిఁ బూనినీవు
ఇప్పైఁడిబొమ్మల నెలదీఁగబోఁడుల
కేల్వట్టి సుఖములఁ గెరల మేలు
ముజ్జగంబుల నేలెడి మురువుగాదె
వీరిఁగోఁగూడి పెనఁగుట వెలపదేల
పెరజగంబున సుకమను తెలుఁగునమ్మి
యిచటి రాబడినొల్లని యోడ్డగలఁడె॥ 183

క॥ సూకమునుబొందు టెఱుంగవు
అక తెగులగుఁ నెడివెఱను రాకొట్టుదె పం
టకమూరగించ, నాపలు
కొకొకటి ప్రామిన్కటంచు నొప్పుముతేఁడా!॥ 184

తే॥ మిసిమిపూఁబందిరుల హొన్ను మేడలందు
ఈచెలుల మగకూటిమి నెనయుదేని
బొందితో వేల్పువీటను బొదలనిన్ను
బుత్తు నీతండ్రివలె నాదు సత్తెఱుఁగుము॥ 185

మ॥ అనినం జోగికి రాయఁడిట్లనియె, "నయ్యా! నాదు రావంగడం
బున నా కట్టడిమాని మాలెతలతోఁ బొందంగ నేనొల్ల, నొ
ల్లను గోసంగులకూటమింగలుగు చెల్వంబైన విణ్ ప్రోలియు
న్కని, నామేనినిగాని యేల్బడినిగానీ యిత్తు నిమ్మన్నచోఁ॥" 186

చ॥ అనుటయు జోగి "మేల్బళిర! యాడినమాటను దప్పరాదు, నీ
వనినటు లిడ నేలుబడినంత యొసంగుము, వీడు సారుసే
యను బజకెల్లఁ జాటుటకు వంపుము లెంకల,; నీదుపేరి య
చ్చునుగల ముద్దుటుంగరము చొక్కపుగుర్తుగనిమ్ము వారికిన్॥" 18

క॥ అని తబిసిఁ గాంచి దొర యి
ట్లను, "నీకిడు దానికంటె ననమున్నదె? మిం
చిన దబ్బముఁ జేసి వెల్గు గ
గినుఁడవు, బమ్మరకుసియునఁగఁ గరలితిగాదే॥ 188

క॥ మీకిపు డిడినదియంతయు
చేకొని దాచుకొను నిల్వసిరిగాదే? న
న్నాకీరితి ముజ్జగముల
జోకగుకన్నాకుఁ జేయు జోడీడులలోన్॥ 189

తే॥ ఏల మొన్నటిదాక మీ కేలినట్టి
నేలయుకి గాదె? మీకీయ నేనెవండ
కొనుఁడు కర్మిమ్మరఁ గొనఁగ మీకుఁ గలదేని
పలుబడి నెల్ల నింక మీ కెవ్వరడ్డు॥ 190

తే॥ నాదుమాటలఁగలయట్టి నమ్మకంబు
గాంచ మీ రిట్టులందురుగాని కల్ల
సుకముగల యేలుబడిని గోరుకొనువారె"
యనిన దొరఁ గాంచి జోగి యిట్లనెఁ గినుకను॥ 191

ఉ॥ "నవ్వులుగావు, జిత్తులిక నాయెదుటం గొనసాగిపోవు, వా
క్కువ్వఁడు కల్లపల్కులనుకొందు నిన్ను నెరుంగనట్టివా
రెవ్వర నీయెడ న్నిజము, లిచ్చెదనంచన లేదు నాఁగన
న్నివ్విరిబోంట్లలోఁ జనెద నింటికి బొంకరివంచుఁ జాటుచున్॥ 192

తే॥ పొద్దుమేలిమికొలమునఁబుట్టి నిజమె
కట్టడిగలట్టి నీవ బొంకరివి యైన
అంతె(చాలును)విన్నెమి యనఁగఁ బోను
టక్కుటెక్కుగ నేదో మాటయనుమయ్య!" 193

తే॥ అనుచు నెట్టులైన జేనిఁ గల్లాడువానిఁ
గాఁగఁ జేసెడితలఁపున వాగుచుండు
జోగివాలకమంతయుఁ జూచుచున్న
చంద్రమతి మగనితో నిట్లు సరగ ననియె॥ 194

క॥ జడదారి పన్నియుం చె
కుక్కడువలచిక్కులను దగుఁలకొంటిమి, తరమే
విడిపించుకొనఁగ, నిఁక నె
క్కడికల్ములు, మాట బొంకుగాక నిలువుఁడి॥ 195

క॥ ఏమైనను సరియే నీ
వీ మిడిమిడిబుడిపిదాలు పెంచినయట్టుల్
గామియ (మంచిదికావున
యీమదిలోఁ దలఁపుమయ్య యితఁ డడిగినటుల్॥) 196

క॥ సిరిపోయినఁ జిన్నతనము
పరిపజలోఁ గల్గినను బజారున మన మం
తరువుసెడ నమ్మఁబడినన్॥
దొర! యింకేమైనను వలదుచుమీ బొంకన్॥ 197

ఉ॥ జన్నియ లేమొనర్చినను జన్నములెన్నియొ చేయుచుండినన్
కన్నెలు నేలలున్ మొదలుగాఁగల యీవుల నిచ్చుచున్న నా
కొన్న యసుర్ల మేపినను గ్రోలఁ గొలంకులు నూఱులు జెర్వులె
న్నెన్నియొ నింపినం గలుగునే యొక నిక్కముగూర్పు పున్నెముల్ 198

ఆ॥ ఇదియుఁగాక వింటె యేనాఁట నెవ్వరైన
నంతపుడమి నేలినట్టి దొరలు
ముల్లుకొనను మోప మునరునంతటి నేల
మైనఁ గొనుచుఁ బోయిరనఁగ తేఁడ!

కం॥ ఉండవు ముజ్జగము, లుసు
ర్లుండవు, కనఁబడున దెద్దియును నుండదు, మీ

రుండరు, నేనుండను, మఱి
యుండున ద్రోకయన, మెఱుంగవొ, మఱచితివొ! 200

తే॥ ఇది మొఱంగియ కాదె మున్నిచ్చె బొట్టు
వెన్ను నకు సోఁకు దోరమొకం డెన్నికగను
తిగయుడుగు తేగ మదాన నోఁగులుగ నెనె
అన్నియావుల నేలీవి మిన్నగాదె॥ 201

కం॥ తగువాఁడు దొరకకుండిన
నగ డీరాద నెడిమాట యారడి వోవక్
బాగకుఁగనొప్పుచు నీకీఁ
దగిన పుడమివేల్పుమిన్న దక్కెం జుమ్మీ॥ 202

కం॥ ఇచ్చెదనని యీకుండిన
నచ్చినటిని జమునిలెంక లడ్డుగనకయే
తెచ్చియు నాల్కను గోయుదు
రిచ్చెననుచుఁగాదె యందు రెల్లరు పెద్దల్॥ 203

కం॥ కావున దోసము వచ్చెడి
త్రోవఁజనక వేల్పుపెద్దతో నీడగు నీ
కావివలువ దాల్పున
వే వేసినవెల్ల నిజము వీడక తేఁడా! 204

చ॥ అని తన కొప్పున ట్లనెడి యాలిని గన్గొని "యారా! దీనిప
ల్కెనయును గాదె పాలిమినకు లేలికయై' యిటువంటి గేస్తురా
డ్రొనరిన వానిపుట్టుగద యొప్పిదమౌను' మగండు వోయిన
ట్లనువగు లేమ వేలుపెకదా" యని చేడియ చెన్ను నెన్నుచున్॥ 205

క॥ ఎదలోఁగులుకుచు నతఁ "డి
చ్చెదఁ గొను వేల్పులకు నేలజేజేలకు ను
న్న దిదప్పఁ గడమపుడమిని
ఇదెయని దోసిఁటను జోగి కిడె మొయిలువిరిక్॥ 206

సీ॥ అపు డీవిమ్రాఁకులయలరులతో వాన
కురిసెను, వేల్పుమ్రోఁగుడులు సెలఁగె
మంచిగందపుఁజెట్ల మించుతావులనీను
తెమ్మెర యంతటఁ గ్రిమ్మివీచె
అచ్చరవిరిబోఁడు లలయక సొలయక
యాడిరి పాడిరి యబ్రముగను
ప్రొద్దుకొలపుటొజ్జపొందును గెల్పు వి
శ్వామిత్రుఁ డోడునాఁ బలికెఁజదలు॥
అంత గాధగొమరుఁ డాతేని తేగంబు
తాల్మి బీర మొప్పదలను నెంచి
దీవనలనునింపి తేజు నవ్వైవులఁ
గ్రోలఁ దనదు కొనకుం జనియెను" 207

క॥ అనవిని గొంతికొమారుం
డెనసినసంతసముతోడ "సఁ కముందుకతన్
విన నెడఁద వేడ్కగలిగిం
చెను, వీనులకటువుదీరఁ జెప్పు"మనుటయున్ ॥ 208

క॥ నిత్తెము వెన్నునిఁపైగల
బత్తిని దెలివొంది మఱుపుపాటు సడలఁగా
జత్తులమారులగుంపుల
పొత్తువిడిచి నెగడుచుండు పోటరిమిన్నా! 209

మ॥ తనకుం గల్గినయంత పేదగమి పొందంజేయు చొప్పొప్ప తే
దన కెప్డుం బెరసొమ్ము పెన్విసపు దయ్యంబట్టులం గాంచుచున్
గనరుం బొంగును జెడ్డపల్కులును బోఁగాఁ బాడియుం బంటయున్
బొనరంగా నిలువేలుపౌ హనుమ యింపుల్ మెచ్చు మేల్ ప్రెగ్గడా!


స్రగ్విణి

నిక్కంపుఁ దేజుచే నిల్కడం బొందుచున్
పెక్కుఱం గాంచినం బెన్నెన ర్తింపుచున్
దక్కితిన్ నీకనం దప్పులన్ గాచుచున్
నిక్కమే నేమమై నెట్టు బల్ దిట్టఁడా! 211

గద్య

ఇది శ్రీమజ్జగదంబా కరుణాకటాక్ష సంపాదిత సత్కవితావృక్ష
సంజనిత గద్యపద్యాత్మక సత్పుష్పపా సంసేవిత శ్రీజగ
న్నాథ పాదాలంకృతమనః షట్పద శ్రీమద్గౌతమ సగోత్ర
పవిత్ర రాయవరవంశకలశార్ణవ సంపూర్ణతా ర్కా
కళత్ర వీరరాఘవపుత్ర వెంకమాంబాగర్భ
శుక్తిస్వాతీ శంబరసూత్రి శ్రీజగన్నాథశత
కాది శుద్ధాంధ్రరచనాబంధురచరిత్రి
గౌరిరాజ నామప్రణీతంబైన శుద్ధాం
ధ్రి హరిశ్చంద్ర చరిత్రింబునందు

ద్వితీయాశ్వాసము.



అనుకర్మలను భగవంతుఁ డేర్పఱచినట్లు తెలియుచున్నది. ఇందువలన
వైశ్యుఁడు తాను సుఖపడుటయే కాక లోకోపకార మెంతచేయవల
యునో యది సువ్యక్తమగుచున్నది. శూద్రుఁడు లోకమునకుఁ జేయ
వలసిన యుపకారముంగూర్చి మనువు 91 వ శ్లోకమున వాక్రుచ్చుచు
న్నాఁడు. "ఏకమేవతుశూద్రస్య ప్రభుః కర్మ సమాదిశత్। ఏతేషా
మేవవర్ణానాం శుశ్రూషా మనసూయయా" అనఁగా శూద్రునకు
వెనుకటిమూఁడువర్ణములవా రొనర్చెడి లోకోపకారకార్యములందు
ద్వేషము లేక సహాయపడుట యొకటియె ముఖ్యధర్మముగాఁ బ్రజాపతి
యేర్పఱచియున్నవాఁడని యర్థము. దీనివలన శూద్రుఁ డొనర్చవల
సిన లోకోపకారము బోధపడినది. ఇంతవరకు వచించినదానింబట్టి మ
నము గ్రహింపవలసిన దేమనఁగా, ప్రకృతిపురుషులను జననీజనకుల
వలనఁ గ్రమముగాఁ బుట్టిన యగ్రజానుజులమే బ్రాహ్మణ క్షత్రియ
వైశ్యశూద్రుల మనువారము. వీరునలువురు నొక్కతలిదండ్రుల కడు
పునఁ బుట్టినవారి వంటివారలే. వీరికిగలయంతర మన్నదమ్ములకుంగల
యంతరమువంటిదే. అన్నలయందుఁ దమ్ములకు భక్తియు, దమ్ములయం
దు నన్నలకు వాత్సల్యమును, బరస్పరము గలిగియుండవలయునుగాని
వ్యతిరేకముగ నుండఁజనదుకదా? చనదు. వీరిగృహము హిందూదేశ
ము. ఈగృహమునందు వీరు సతీశయ్యాసదనములందుఁ బ్రత్యేకస్థితి
గలిగియు గృహకార్యనిర్వహణమం దైకమత్యముగల యొకకుటుంబము
లోని సోదరులవలెనే స్వస్వజాతిధర్మానుష్ఠానమందు భిన్నావస్థనుబొం
దియు హిందూదేశనామక గృహకార్యనిర్వహణమందు సమానాభి
మానానురాగములు గలవారలయి ప్రవర్తించుటయే ముఖ్యకర్తవ్య
మై యున్నయది. ఒకకుటుంబములోనున్న నలుగురన్నదమ్ములు గృ
హోపకారకములైన నాలుగుకార్యములందుఁ బ్రవర్తించి గృహ
మునుఁ జక్కఁజేసికొనుట యెట్లవసరమో యట్లే బ్రాహ్మణక్షత్రియ
వైశ్యశూద్రులను సోదరులును హిందూదేశగృహోపకారకములైన
నాలుగుకార్యములందుఁ బ్రవర్తించి హిందూదేశగృహమునుఁ జక్కఁ

జేసికొనుట పరమధర్మమైయున్నది. ఒక్కకుటుంబములోనున్న నలుపురన్నదమ్ములలో నెవ్వఁడేకార్యకరణమునందు మేధావియై యుండునో వాఁడాకార్యమును సాధించి గృహకార్యమును నిర్వహించుచున్నాఁడు. అట్లే బ్రాహ్మణక్షత్రియ వైశ్యశూద్రులను సోదరులును నెవ్వరేకార్యములను సాధింప సమర్థులుగా సృష్టింపఁబడిరో వారాకార్యములందే ప్రవర్తించి హిందూదేశగృహకార్యములను గొనసాగించుకొనుట ప్రధానకార్యమైయున్నది. అట్లుగానిచో ధర్మసాంకర్య మొదవి సంఘవినాశము కలుగుననుటకు సందియమందవలసిన యవసరము లేదు.

ఇట్లు జాతిభేదము నంగీకరించుటచేత వీరిలో నొకరధికులనియు మఱియొకరు గారనియు, వాదములు ప్రబలి యెక్కువజాతివారు తక్కువజాతివారికడ భుజింపమనుటయుఁ దక్కువజాతివారది సహింపలేక యుత్తమజాతులవారికడ భుజింపకయు విడిపోయి యున్నారు. అది సంఘదౌర్బల్యమునకుఁ బ్రధానకారణమైయున్నది. కావున మీ జాతిభేదము సంఘవినాశకారకమని యన సాహసించుచున్నవారు. ఇది లోకానుభవ విరుద్ధమైయున్నది. చండాలురుతప్ప మిగిలిన హిందువులు మహమ్మదీయ క్రైస్తవులతోఁ గలిసిభుజించుటలేదు. సంబంధమును జేయుటలేదు. కాని మహమ్మదీయక్రైస్తవసోదరులా ద్వేషమును (మనము వారితోఁ గలిసిభుజంపలేదనునది) బూని కలహింపక మనహిందువులకడ భుజించుచున్నారు. దీనివలనఁ బరదేశీయసోదరులకు హిందువులయందు ద్వేషములేదని ధృవపడినది. ఇట్లే బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులలోపలను దక్కువజాతివారెక్కువజాతివారికడ భుజించుటయు, నెక్కువజాతివారు తక్కువజాతివారికడ భుజింపకయుండుటయుఁ గలదు. అట్లుండినను వీరిలో నెక్కువజాతివారియందుఁ దక్కువజాతివారికిభక్తియు, నెక్కువజాతివారికిఁదక్కువజాతివారియందు వాత్సల్యమును గలిగియుండుట సుప్రసిద్ధమైయున్నది. ఇట్లుండఁగా జాతిభే

దములు ద్వేషజనకము లెట్లగును? కానేరవు. ఒకవేళ బ్రాహ్మణేతరులలోఁ గొందఱికి యసూయ కలదు. వారికా యసూయ కలుగకుండఁ జేయుటకై జాతిభేదమును నిర్మూలించుటగాని గుణకర్మలనుబట్టి జాతులను విభాగించుటగాని చేయవలెనందురా? వారు చెప్పినట్లు కొందఱసూయాపరు లుండవచ్చును. వారి యసూయను బోఁగొట్టుటకై జాతిభేదమును నిర్మూలించుటగాని గుణకర్మలనుబట్టి జాతులను విభాగించుటగాని లోకజ్ఞాని చేయఁదగినపని కాదు. వాఁడు వారికిఁ దగురీతి నీతుల బోధించి వారి నాద్వేషమార్గమునుండి తప్పించి సన్మార్గమందుఁ జొప్పించుట విధి. ఇట్లుగాక కొందఱు నసూయానివృత్తికొఱకై జాతిభేదము నిర్మూలించినను నింతమాత్రముచేఁ బ్రపంచమున నసూయ నశింపనేరదు. ఏలయందురా? అసూయ యీజాతిభేదమునందుమాత్రమే జనించియుండలేదు. అది యనేకవిషయములందు జనించియున్నది. కొందఱికిజాతిభేదమునం దసూయ యుండిన మఱికొందఱికి నధికారభేదమునందును నింకఁగొందఱికి నైశ్వర్యభేదమునందును, వేఱొకకొందఱికి సుందరీమణుల సౌందర్యభేదమునందును నసూయకలిగియుండును. వారివారి యసూయానివారణకై మన మధికారసామ్యము (ప్యూను గుమాస్తా శిరస్తాదారు, తహసీల్దారు, కలెక్టరు, గౌర్నర్, వైస్రాయి, చక్రవర్తి అను భేదమును దీసివేయుట)నుఁ జేయవలయునుగదా? చేయవలయునా? చేయఁగలమా? చేయఁగూడదు. చేయలేము. అట్లే యైశ్వర్యభేదమునం దసూయగలవారి యసూయానివృత్తికై యైశ్వర్యసమత్వము (అందరను సమానదరిద్రులగానో సమానసంపన్నులగానో) చేయవలయును. అట్లుచేయుట యుచితమా? సంభవమా? ఉచితము కాదు. సంభవముకాదు. ఇట్లే సుందరీమణుల సౌందర్యభేదమునందసూయగలవారి యసూయానివృత్తికై యందఱమందయానలను గురూపులనుగానో సురూపులనుగానో చేయవలయును. అట్లుచేయుట సాధ్యమగునా? సాధ్యముకాదు. కాదు. ముమ్మాటికినిగాదు. అట్లని కొందఱి యసూయానివృత్తికొఱకై జాతిభేదనిర్మూలనము గావించుటగాని గుణక

ర్మలనుబట్టిజాతివిభాగము గావించుటగాని యుచితమును సంభవమును గాఁజాలదని డంకామీఁద దెబ్బగొట్టి చాటింపవచ్చును.

ఉపసంహారము.

బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రజాతులు కొందఱు తలంచినట్లుగా స్వార్థపరులచే నిర్హేతుకముగాఁ గల్పింపఁబడినవికావు. మఱికొందరు (శ్రీదయానందసరస్వతీస్వామినారాయణమూర్తిప్రభృతులు) చెప్పినట్లు గుణకర్మలనుబట్టి విభాగింపఁబడినవియుఁ గావు. అట్లుపూర్వులు గావించినదియు లేదు. ఇఁకేమన? బ్రాహ్మణాదిజాతివిభాగము సృష్టియందే కలదు. ఆవిభాగమున కనుకూలములైన గుణకర్మలు బ్రహ్మచే సృజింపఁబడినవి. మహర్షు లట్లే పుట్టియున్నారు. ఇట్లని వేదములు చెప్పినవి. స్మృతులును వచించినవి. సూత్రములు దృఢీకరించినవి. పురాణము లుద్ఘోషించినవి. ఇతిహాసములు స్థిరీకరించినవి. జ్యోతిశ్శాస్త్రము సమ్మతించినది. సుశ్రుతము బలపఱచినది. యుక్తియొప్పినది. హేతువంగీకరించినది. లోకానుభవము నిరూపించినది. చరిత్రము తోడుపడినది. ఈయూహాపోశనమువలనఁ బ్రశ్నార్ణవము నిర్జలమైనది. అందున్నదుష్టరాక్షసులు బైటఁబడిరి. సామాన్యజనులను దేవతలు వారిని సంహరించిరి. విబుధులు సనాతనధర్మహర్మ్యమునం దధిష్ఠించి సుఖముగా మనుచుండిరి. దీనిం గన్నులారఁగనిన వివేకులును, వీనులార వినిన విజ్ఞులును మనసారఁ బఠించిన పాఠకులును బరమానందభరితులైరి. అగుచున్నారు. కాఁగలరు. ఇట్లే మా సోదరవరేణ్యులైన శ్రీయుతార్యనారాయణమూర్తిగారును బట్టుదలను వీడి ప్రమాణరతులై నిజమైన యార్యధర్మముల నుపదేశించి సంఘోద్ధరణము గావించునటుల నొనర్పుమని సర్వశక్తిసంపన్నుండగు నీశ్వరుని వేఁడుచు "యతోధర్మస్తతో జయఃసత్యమేవజయతినానృతమ్" అనుప్రాఁబలుకును మరల స్మరించి ముగించుటచే ప్రశ్నార్ణవాపోసనాపరనామధేయంబగు వర్ణవ్యవస్థ

సమాప్తము.

నొసఁగు, సూర్యుఁడొసంగుఁబొసఁగ నారోగ్యంబు
నైశ్వర్య మొసఁగుఁదానగ్ని, యముఁడు
పైతృకంబగులోక మేర్పడగనిచ్చు
ఇంద్రుఁడిచ్చును సౌభాగ్య, మిష్టబలము
వాయువొసఁగును, గణపతి చేయుఁ గార్య
సిద్ధి,షణ్ముఖుఁ డఖిలార్థసిద్ధులొసఁగు॥ 264

తే॥ వాణిదయచేయునెంతయు వాగ్విభూతి
దుర్గ విజయంబునిచ్చు ననర్గళముగ
అనుపమైశ్వర్యములుగల్గు ననవరతము
తనర శ్రీదేవి సత్ప్రసాదంబువలన॥ 265

ఉ॥ వారక కామముల్గలుగువారికి దేవతలంద ఱెందు సాం
సారికసత్ఫలప్రదు, లసంగున కైనను జిత్తశుద్ధిసం
స్కారముగల్గ శంకరప్రసాదసుహేతువులౌదు, రెన్నఁడుం
భూరిశివప్రసాద మతిపూజ్యము, హేతువుగాదు దేనికిన్॥ 266

ఉ॥ ఏమనిచెప్పవాఁడ, బరమేశుని దివ్యమహాప్రసాద ము
ద్దామము,దా స్వతంత్రముగఁ దద్దయు వేగ నొసంగునెప్పుడుం
గాముకులైనవారలకుఁ, గాంక్షకొలంది నభీష్టభోగముల్
కామనలేనివారల కఖండిత మోక్షరమాభిసంగతుల్॥ 267

శా॥ స్వాతంత్ర్యంబొకయింతలేక దివిషత్సంఘాత మీశప్రసా
దాతివ్యక్తిని దీర్ఘకాలమున కత్యైశ్వర్యముం మోక్షముం
బ్రీతిం గల్గఁగఁజేయుఁ, దత్క్షణమె గౌరీశప్రసాదంబు వి
ఖ్యాతిన్ విష్ణువిధీంద్రలోకముల మోక్షానందముం గూర్చెడిన్॥

ఉ॥ వైదికులైన నన్యమతవర్తనులైన మహేశసుప్రసా
దాదరణీయులైన నమృతాప్తివహింతురు, బ్రహ్మభూపవి
ట్పాదజముఖ్యవర్ణములుఁ బామరసంకరవేదబాహ్యులుం
బోదురు ముక్తికీశ్వరుని భూరి(ప్ర)సాదము లబ్ధమైనచోన్)॥ 269

తే॥ అల్లుగావున వైదికులైనవిప్రు
లతిమలును ముక్తినొందుట కద్భుతంబె
శివప్రసాదంబుగల్గిన శీఘ్రముగను
ధర ఖరోష్ట్రతరువులును దాల్చు ముక్తి॥ 270

సీ॥ సంశయంబనరాదు సంయమీశ్వరులార!
శివునిప్రసాదంబు సిద్ధమైన
గర్భస్థుఁడైనను గాక జనించిన
బాల్యయౌవన వృద్ధభావదశల
నైన ముక్తినిగాంచు, నది యేమిచిత్రంబు
(హరు ననివార్యమా) నాజ్ఞవలన
అజహరీంద్రాదులౌ నఖలనుపర్వాలు
జనియించివర్తించి చచ్చుచుండు్రి
పాంసువులు పర్వతంబులౌఁ, బర్వతములు
పాంసుజాలంబులగును శివప్రసాద
మహిమ, సురలును శ్రుతులు నుమామహేశు
నెఱుఁగరనిచెప్ప మానవు లెఱుఁగఁగలరె॥ 271

తే॥ మీరలును మహాదేవుని భూరిసుప్ర
సాదలబ్ధికి దేశికస్వామిచరణ
సరసిజంబులుకొలువుఁడీ శక్తికొలఁది
పరమ మునులార! భాగ్యసంపన్నులార!॥ 272

శా॥ శ్రీమద్వ్యాఘ్రపురీవరంబు సురసంసేవ్యంబు పుణ్యస్థలం
బామోదంబున నందు శంకరుఁడు నిత్యాత్మానుసంధానత
త్ప్రేమన్ నృత్తముసేయు నభ్రపరిమళ్ళితస్మితుండౌచు, నా
భూమీధ్రాత్మజఁగూడు నయ్యభవునిం బొల్పొంద సేవింపుఁడీ॥ 273

ఉ॥ ఆరసి కాళహస్తి గిరిజాధిపుఁ జూచి నమస్కరించినన్
జేరు శివప్రసాద మతిశీఘ్రముగాఁగను, వారణాసిలోఁ

జేరి మహేశుఁ గొల్చినను జెందును వేగ శివప్రసాద,మి
చ్చారతి శైవసుస్థలుల శంకరుఁగొల్వఁ బ్రసాదియౌ ధరన్ ॥ 274

చ॥ అభవు ప్రసాదలాభమున కైకద దైవతబృందపూజనం
బభవు ప్రసాదలాభమున కైకద సత్క్రియలెల్లఁ జేయు,ట
య్యభవు ప్రసాదలాభమున కైకద మూర్తుల మూటిఁ గొల్చు,ట
య్యభవుప్రసాదలాభమున కైకద యీశ్వరచింత యెప్పుడున్ ॥ 275

చ॥ తనర శివప్రసాదరహితంబుగ భుక్తియుఁ గల్గదెప్పుడున్
తనర శివప్రసాదరహితంబుగ ముక్తియుఁ గల్గదెప్పుడున్
తనర శివప్రసాదరహితంబుగ దేవత లాదరించరా
తనర శివప్రసాదరహితంబుగ సర్వముఁ గల్గ దెంతయున్ ॥ 276

చ॥ కలితశివప్రసాదమునఁ గల్గు నుమా లలితప్రసాదమున్
కలితశివప్రసాదమునఁ గల్గు మహేశ్వరసన్నిధానమున్
కలితశివప్రసాద మొగిఁ గల్గిన వైదికతాంత్రికంబులన్
దలఁపఁబనేమి,సర్వఫలదంబు ప్రసాదమె యెంచిచూడఁగన్ ॥ 277

తే॥ తలఁచిచూడ శివప్రసాదంబువలన
జన్మ నాశంబు లణఁగును సత్యముగను
శాంభవప్రసాదంబుచే శంభుఁడగును
తత్ప్రసాదాప్తిఁ దత్ప్రసాదంబుగలుగు॥ 278

—• ప్రసాదవైభవము •—

సు॥ మఱియుఁ బ్రసాదవైభవము మానవతంసములార! తెల్పెదన్
పరఁగవినుండు మీర,లతిపాపరతుం డల దుర్ఘటుండునా
నరుఁ డొక శూద్రజాతిజుఁ(డున్యాయవిదూరుఁడు)క్రోధసంగతుం
డురుతరసాహసుండగు(చ యోగ్యకృతు ల్పొనరించు నెంతయున్॥) 279

తే॥ అతఁడుచేసెను బ్రహ్మహత్యాశతంబు
చేసెగోహత్య లొకనూఱు చెప్పనేల

నూఱుగృహదాహకృత్యముల్ క్రూరమతిని
చేసి తా నర్థచోరుఁడై చెన్నుమిగిలి॥ 280

సీ॥ బలిమిచే గనఁబడ్డ బ్రాహ్మణస్త్రీలను
రమియించె దుర్మోహమమితమగుడు
వాపీసరోహ్రద కూపతటాకాది
జలము దుష్పంకసంకులము చేసె
వర్ణాశ్రమాచార వర్తనంబులఁ బాపె
మఱియు దుర్మార్గముల్ తఱచు చేసె
సాధుల నిందించె జనముల బాధించె
పథికుల వేధించెఁ బధముమించె
పొసఁగఁ దా జన్మసాహస్రములకుమునుపు
నిష్కమొక్కటి శివయోగిరతునకును
దానమొనరించె, నాసుకృతంబువలన
కాలమందున సద్బుద్ధికలన గలిగె॥ 281

మ॥ అకటా! మోహవశంబుచేత దురితవ్యాపారముల్ చేసితిన్
ఇఁకఁ దద్దోషము లెట్లుపాయునొకదా, యీపాపసంసక్తి నా
రకమౌనంచును వేదవేదులగు విప్రాసీకముల్ పల్కరం
చుఁ గడున్ వ్యాకులచిత్తుఁడై మనములో శోషింపఁగా నంతటన్।

మ॥ ఒకభూమీసురుఁ డేగుదెంచి పలికెన్ "యోగ్యంబు భూమండలిన్
బ్రకటంబైన చిదంబరాభిధసుప్రఖ్యాతధామంబుఁ బా
యకవర్తించును దన్మహాస్థలిని నృత్యంబెప్పుడుం జేయు మా
నక సర్వాత్ముఁడు శంకరుండు శివుఁ డానందంబు సంధిల్లఁగన్॥ 283

ఉ॥ ఆమహాస్థలంబు మహిమాన్వితమంచు నెఱింగి విష్ణుఁడు
ద్దామతపంబుచేసెఁ బరతత్త్వము శంకరుఁ గూర్చి, బ్రహ్మయున్
గామితమిచ్చు తన్మహిమ గన్గొని చేసెఁ దపంబు, నింద్రుఁడున్
క్షేమకరంబుగాఁ దపముచేసెను దన్మహిమం, బెఱుంగుటన్॥ 284

మ॥ మునులున్ దైవతయక్షకిన్నరవరుల్ ముఖ్యంబుగాఁ (దానిద)
ఘనమహాత్మ్యమెఱింగి శంకరు శివున్ గౌరీశు సేవించి పా
వనతంగాంచిరి, నీవు నాట్యరతుఁడై వర్తించు నయ్యీశ్వరున్
గని కొల్వందగు నాచిదంబరమునం గామంబు లీడేఱఁగన్"॥ 285

మ॥ అని భాషించెడి విప్రవాక్యములు తా నాలించి యాదుర్ఘటుం
డనివార్యస్థితిఁ బుండరీకపురి కత్యంతానురాగంబుతోఁ
జని యాయభ్రసభాంతరంబున విలాసంబొప్పఁగా నృత్తమున్
ఘనతం జేయు నుమేశుఁ జూచి వినతుల్ గావించి సద్భక్తితోన్॥286

తే॥ నయముతోడఁ బ్రదక్షిణత్రయ మొనర్చి
స్నానమొనర నవమోంతంబునైన శైవ
మంత్రరాజంబు సద్భక్తి మహి(తుఁడగుచు)
చేసె నష్టోత్తరశతము శిష్టమతిని॥ 287

సీ॥ బ్రాహ్మణుండును రుద్రభక్తుండు రుద్రాక్ష
భస్మభూషితదేహభాసితుండు
నైన శివజ్ఞాని కర్థంబు ధాన్యంబు
ముదముతోడుతనిచ్చి సదయుఁడగుచు
సత్యవాఙ్మౌనాది సంపన్నుఁడై క్రోధ
కామవర్జితుఁడౌచు నేమమునను
వత్సరత్రయము దా వసియించి యుండంగ
దేవదేవుండును దీనసులభుఁ
డైన పరమేశుఁ డా దుర్ఘటాహ్వయునకును
దగఁ బ్రసాదంబొనర్ప నా జగదధీశు
పదవిఁగాంచి మహాముక్తిపదము పిదప
నందె, శంభుప్రసాద మేమనఁగవచ్చు॥ 288

తే॥ మఱియు నద్దేవదేవేశు మహితమాచుఁ
బరఁ(గునట్టి) ప్రసాదవైభవము విూశుఁ

దెలియఁజెప్పెద వినుఁడు సందేహముడిగి
శ్రద్ధచేతను మునులార! సర్వదంబు॥ 289

చ॥ మున్నొకభూసురుండు బుధముఖ్యుఁడు లక్షణయుక్తుఁ డెంతయుం
బన్నగ సత్యసంధుఁడన భాసిలువాఁడు మురారిభక్తుఁడై
సన్నుతిఁగాంచి శ్రౌతమును స్మార్తమునా విధిఁ జేసి భక్తిచే
పన్నగశాయి నిల్పి బహుభంగుల గ్రామగృహాంతరంబులన్॥ 290

ఉ॥ ప్రతిదినమున్ రమాధిపతి భక్తి సుగంధసుమంబులన్ మహో
న్నతగతిఁ బూజచేసెను ఘనంబుగ, వైష్ణవమంత్రముల్ మహా
మతిని జపించె, మాధవుని మానితదివ్యనివాసభూములు
న్నతగతిఁ జూచెఁ, జేసెను ఘనంబుగ వైష్ణవపూజ లెంతయున్॥ 291

తే॥ మఱియు సర్వంబు విష్ణుసమర్పణముగఁ
జేసె నాసత్యసంధుండు శిష్టమతిని
అంత నారాయణుండు ప్రత్యక్షమయ్యె
తతగదాశంఖచక్రాసిధారియగుచు॥ 292

శా॥ ఆలీలం దనముందరన్ నిలుచు సర్వాధీశునిన్ విష్ణుఁ దా
నాలోకింపుచు దండవన్నతులు భక్త్యాయత్తుఁడై చేయుచున్
జాలన్ గంధసుమవ్రజంబులను బూజల్ సల్పి యయ్యీశ్వరున్
మేలొందన్ వినుతింపఁగాఁదొడఁగె భూమీదేవుఁ డానందియై॥ 293

వ॥ "విష్ణుండును విశ్వలోకకారణుండును వివిధాత్మకుండును వేదవేదాంతనిష్ఠుల కాత్మభూతుండును గృష్ణుండును క్లేశహరుండును బ్రబోధుండును సర్వాత్ముండును కేశవుండును నతిశుద్ధుండును కేవలుండును మహాత్ముండును శుద్ధచిత్తప్రసన్నుండును ముంజకేశుండును ముకుందుండును ముండియు నార్తిహరుండును మహామోహవినాశుండును మంత్రరూపకుండును శ్రీవత్సవక్షుండును బరుండును బరమాత్మయు వంచకులకగమ్యుండును వస్తుభూతుండును శ్రీపతియు భూపతియు గోపతియుసత్స్వరూపియు సితవక్త్రుండును బీతవస్త్రుండును బాపహా

రియు మహానిష్ఠులకు ముక్తిప్రదుండును పాపకర్మరతభంజనుండును విష్వక్సేనుండును విశ్వుండును విశ్వోత్పత్త్యాదిహేతువును విశ్వజ్ఞానమూర్తియు విమలుండును విశ్వరూపకుండును విశ్వాసలభ్యుండును నవిదితాత్ముండును విశ్వతీర్థుండును విశ్వసాక్షియు మురారియు మహార్థుండును మహార్థవిధాయియు ముకుందుండును శౌరియు శార్ఙ్గియు శంఖకుందేందురూపియు శాకమూలఫలాశనులకు శాంతిదుండును పద్మనాభుండును పద్మాపతియును పద్మాక్షుండును హృత్పద్మమధ్యనిలయుండును ముకుందుండును ముకుందహర్తయు విశిష్టజనభర్తయు విద్యాదాత్మయును గోవిందుడును గోపాలకుండును పరాత్పరుండునునందగోపబాలుండును గుప్తుండును సర్వకారణుండును భూధరుండును భుజంగకోపచ్ఛిదుండును భూతనాశకుండును భూతాధారుండును వైకుంఠుండును విశిష్టులకు విశిష్టజ్ఞానదుండును బ్రహ్మాదిదేవతాధికుండును క్షీరోదధిశయనుండును క్షీరోదహేతువును నిరాధారుండును నిత్యుండును నిత్యానందుండును యజ్ఞమూర్తియు యజ్ఞఫలప్రదుండును యజ్ఞపతియు యజ్ఞగమ్యుండును జనార్దనుండును దానవారియును శక్తిదుండును వాసుదేవుండును వసుప్రదుండును పూజితుండును పురాణపురుషుండును పూర్ణుండును దామోదరుండును దేవారినాశకుండును దాంతజనరక్షకుండును నచ్యుతుండును సాక్షియు నసక్తుండును సుసక్తుండును స్వసంవేద్యుండును హరియును హారకేయూరాద్యలంకారుండును గల్యాణదేహుండును హృషీకేశుండును స్వచింతకులకు ధనధాన్యప్రదుండును సత్యపరాత్ముండును నైన నారాయణునకు నమస్కారంబులు గావించెద.

శ్లో॥ నారయణాయ నరకార్ణవతారణాయ
నానావిధస్యజగతస్స్థితికారణాయ
మోహావృతస్యసకలస్యజనస్యసద్యః
శ్రేయస్కరాయ పురుషాయ నమః పరస్మై॥" 295

క॥ అనియిట్లుభ క్తిచేతను వనజేక్షణుఁబొగడి 'భ క్తవత్సల! నాపై
ఘనమైననీప్రసాదం బొనరింపుచు ఘోరబంధనుడుపవె" యనిన్

తే॥ సకలభూతైకహితవర్తి సత్యవాది
జ్ఞానవారాశి యనసూయమానసుండు
హరికృపాదృష్టి సత్యసంధాఖ్యుఁజూచి
పలికె మాధుర్యగాంభీర్యభాషణముల 297

సీ॥ "వినుసత్యసంధాఖ్య! ఘనభక్తుఁడవునీవు
కృతకార్యుఁడవు శ్రుతిస్మృతులనుండు
(సతతేని)దప్పక స్వాశ్రమధర్మంబు
లొనరించి ముక్తి కర్హుండవైతి
వైనను నేను బ్రహ్మాదిదేవతలు సా
క్షాన్మోచకత్వైకశక్తిహీను
లము సాంబుఁ డీశుండు క్రమముగా సంసార
మోచకుఁడగు భవమోహితులకు

కలుగ వయ్యీశునకుఁ గార్యకారణములు
వాస్తవంబుగఁజూడ నవ్వామదేవు
సరియు నధికంబు నైన మెందరయ లేదు
సర్వవేదప్రమాణమా సత్యముగను॥ 298

వ॥ అట్టులయినను స్వభావసిద్ధవిజ్ఞానబలక్రియాయుక్తయగు న మ్మహేశ్వరు పరమశక్తి వివిధయని సకలవేదంబులయందునుం బలుకం బడు, నట్లగుట నన్యాపేక్షలేకుండ స్వతస్సిద్ధుండగు నయీశ్వరుప్రసాదంబున నాకును బ్రహ్మాదిదేవతలకును జ్ఞానబలక్రియాసామర్థ్యంబు గలుగుచుండు, నట్లగుట శివుండే సాక్షాత్సంసారమోచకుండు,తత్ప్రసాదంబున నేనును బ్రహ్మాదులును ప్రణాళికగా సంసారమోచకుల మగుదుము సంశయంబు లేదు. శివప్రసాదంబు సాక్షాన్ముక్తిదంబు సత్యాదిలక్షణుండును భవరహితుండును శుద్ధుండును నసంగుండును

సర్వసాక్షియు నంబికాసహితుండును నగుశివుని వలన నేనును బ్రహ్మాది సురలును బ్రసాదసంపన్నులమైతిమి, మా ప్రసాదంబును శివప్రసాదంబు నాశ్రయించి పురుషులకు భోగమోక్షప్రదంబగుఁ గాని స్వతంత్రంబుగా గానేరదట్లగుట సత్యసంధా! మద్భక్తియుండవైన నీవును బూర్ణప్రసాదంబుకొఱకు దయాళుండగు శివునిఁ భజింపుము. మహాదేవు నాశ్రయించిననరుం డిష్టఫలంబు నొందఁడేని తత్ఫలప్రాపణార్థం బమ్మహాదేవుఁ డింక నేమహాదేవు నాశ్రయింపఁగలవాఁడు, నామంబుచేత నర్థంబుచేత మహాదేవుండు శివుండె కాని యన్యుండు కానేరఁ, డితరదేవతలు దేవతలే కాని మహాదేవశబ్దవాచ్యు లెట్లగుదు, రట్టిమహాదేవువిడిచి కేవలము శ్రద్ధచే నన్నే భజించువారలకు జన్మకోటులకేని సంసారంబువలని మోక్షంబు గలుగదు, మద్భక్తుండవగుటకు సంక్షేపంబుగా సర్వంబునుం దెలిపితి నీవును శివునికంటె నన్యంబువిడిచి యుమాసహాయుండగు శివుని భజింపు, మని చెప్పి సర్వవిజ్ఞానమయుండగు గరుడధ్వజుం డంతర్హితుండయ్యె నంత. 299

తే॥ అమ్మహావిష్ణు సత్ప్రసాదాప్తివలన
సత్యసంధాఖ్యుఁ డఖిలనిర్జరులవిడిచి
అంబికాధీశు సర్వేశు నఘవినాశు
ఈశు సేవించి నిర్గతపాపుఁడగుచు॥ 300

సీ॥ అయ్యీశు సత్ప్రసాదావాప్తి వేదాంత
జనితమాజ్ఞానంబు సంభవించి
దానిచే భవబంధదళనంబుగావించి
ముక్తుఁడయ్యెను, మీరు ముదముతోడ
శివుఁగొల్చి యన్యులౌదివిజుల వర్జించి
శివు సత్ప్రసాదంబుఁ జెందుఁడింక
సర్వంబుఁజెప్పితి సర్వమామద్వాక్య
మందు విశ్వాసంబుఁ జెందుఁడెపుడు

వేదమునిపరంపరచేత విదితమైన
అతిరహస్యంబుఁ దెల్పితి నమితకరుణ
కలుషచిత్తుల కెందు నీక్రమము మీరు
ప్రకటనము సేయఁ జెల్లదు ప్రాజ్ఞులార!॥ 301

—♦ శివభక్తివిచారము ♦—

తే॥ సూతుఁ డంతట మునిపంక్తిఁ జూచి పలికె
"సకలదేహుల కెపుడు నిస్సంశయముగ
భుక్తిముక్తిప్రదం బయి పొలుపు మిగులు
శంభుభక్తి వచించెద సాధులార!॥ 302

వ॥ మఱియును భవానీసహితుం డగు నప్పరమేశ్వరుభక్తి బహువిధంబులం బ్రకాశించు, నందు శివసాయుజ్యశ్రద్ధయు శివసారూప్యశ్రద్ధయు శివసామీప్యశ్రద్ధయు శివసాలోక్యశ్రద్ధయు శివజ్ఞానశ్రద్ధయు వేదశివశ్రద్ధయు వేదాంతశ్రవణశ్రద్ధయు మననశ్రద్ధయు ధ్యానశ్రద్ధయు భస్మోద్ధూళనశ్రద్ధయుఁ ద్రిపుండ్రధారణశ్రద్ధయు రుద్రాక్షధారణశ్రద్ధయు శివలింగార్చనశ్రద్ధయు శివపూజనానుమోదనంబును బూజోపకరణసంపాదనంబును శివోత్సవదర్శనేచ్ఛయు ~~మహోత్సవసేవ~~యు నుత్సవసేవనంబుకై చను మహాత్ముల కన్నప్రదానంబును శివపురాణశ్రవణేచ్ఛయు శ్రవణకాలంబున గద్గదస్వరాదివికారంబును శివునకై యుద్యానవాపీకూపతటాకనిలయప్రాకారగోపురాదులు పాషాణేష్టకాదులచే రచించుటయు శివశాసనయుక్తులం జూచి శ్రద్ధచేఁ బూజించుటయు శివారాధనబుద్ధియు నిత్యనైమిత్తికకర్మాకరణంబును శివవిద్యాభ్యాసంబును దత్ప్రదానంబును శివవిద్యాలేఖనంబును దత్ప్రదానంబును దత్పుస్తకంబు లుంచుటకై గృహనిర్మాణంబు చేయుటయు శివజ్ఞాననిష్ఠున కన్నాదిదానంబును దచ్ఛుశ్రూషయు శివయాత్రాపరతయు శివయాత్రాపరుల బాధించువారి దండించుటయు శివాపరాధుల బరమసంతోషంబున భేదించుటయు శివజ్ఞాననిష్ఠులను శివజ్ఞానులను

దూషించువారల శిరచ్ఛేదంబుసేయుటయు విష్ణ్వాదిదేవతలదూషించు
దురాత్ముల బాధించుటయు విష్ణ్వాదిదేవతాభక్తులదూషించువారి బా
ధించుటయు దేవబ్రాహ్మణద్రవ్యాపహారుల బాధించుటయు నాతురు
లనరక్షకుల రక్షించుటయు భీతుల కభయదానంబును సర్వభూతదయ
యును బ్రియభాషణంబును సర్వభూతహితశ్రద్ధయు సర్వభూతంబుల
యందు దోషాదర్శనంబును గుణదర్శనంబును సర్వభూతమైత్రియు శివు
నియందును శివజ్ఞానంబునందును వేదాంతంబునందును గురూక్తార్థంబు
నందును గురుశుశ్రూషయందును విశ్వాసంబుగలుగుటయు నివియన్ని
యు నుత్తరోత్తరనికృష్టంబులైన శివభక్తివిశేషంబులని వేదాంతవేదు
లగు శివభక్తశ్రేష్ఠులు పలుకుదురు మఱియును. 303

క॥ భక్తియెపరమార్థ దయగు
భక్తియె (భవరోగహంత్రి) బ్రజ్ఞాప్రదయున్
భక్తియె వరముక్తిప్రద
భక్తియెకాకొండుగలదె భావింపంగన్॥

తే॥ భక్తియుక్తజనస్వాంతపద్మమందు
భక్తిఫలదాయియగుచును శక్తియుక్త
(పరమ) విగ్రహుఁడైన యప్పార్వతీశుఁ
డెపుడువర్తించు సందేహమేమిలేదు॥ 304

చ॥ తొడరిసుభక్తకృత్య పరితోషితుఁడై పరమేశుఁ డెప్పుడున్
విడువక శక్తియుక్తనిజవిగ్రహుఁడై కరుణాసమేతుఁడై
తడయక సత్యబోధసుఖదాయకుఁడౌచును భక్తచిత్తమం
దుడుగక నిల్చు సర్వనిగమోక్తవిధంబిది సత్యమెంతయున్॥ 305

—• శివస్వరూపవిచారము •—

సీ॥ ఇఁకమీఁదవినరయ్య ప్రకటమౌపద్ధతి
అల పరాత్పర(తరమై)నయట్టి
పదముప్రాఁ,దత్సత్త గదిరియుండుటచేత
సత్యంబుగాఁదోఁచు సర్వజగము

(తచ్చిత్ప్రకాశంబు తా సర్వజగమును
చైతన్యయుక్తముగ నలుపుచుండు
శ్లేష్మంబులగుచును జెలఁగుచునుండెడి)
ఘటపటాదిద్రవ్యకారణంబు
లౌట వియదాదిభూతంబు,లట్టిభూత
ములకు నెక్కుడు చైతన్యకలితుఁడగుచు
పరఁగు జీవాత్ముఁడాత డేర్పడ సమష్టి
వ్యష్టిదశలను భిన్నుఁడౌ,వ్యష్టి మఱియు॥ 306

తే॥ తివిరి భావానురూపమై దేవమర్త్య
తిర్యగాదిక(జంతుల) దేహసమితి
నొంది బహుజీవరూపమై యొప్పుచుండు
దానికంటె సమష్టి యుత్తమతగాంచి॥ 307

చ॥ ఎనయ హిరణ్యగర్భుఁడన నేర్పడె,నంతకుమిక్కిలౌనుబో
వనజజుమూర్తులన్నియును, వాటనునొప్పున నుచ్చనీచతల్
తనరఁగ జీవపంక్తిఁబలెఁ,దద్దయు వానికి నెక్కుడౌను న
వ్వనజజుఁ,డంతకున్ ఘనుఁడు వారిజలోచనుఁ డెన్నిచూడఁగన్ ॥ 308

తే॥ అమురారి ఘనుండు నిజావతార
గణముకంటెను,నాతనికంటె రుద్రుఁ
డతఁడు నిజభూతులకునెల్ల నధికుఁడగును
ధాతృహరిరుద్రులిః పరు విభూతు లరయ॥ 309

క॥ ఈమూర్తిత్రయమునకును దా మీఁదట నీశుఁడుండుఁ,తత్పరతత్వం
బామీఁద వెలుఁగు,నదియే భూమానందంబమేయమునుమునులారా

వ॥ ఇదియ సమస్తంబునకుఁ బరమావధియని శ్రుతిస్మృతులు
పల్కు,నిదియ పరమానందస్వరూపం, బానందతారతమ్యం బెట్ల
మనుష్యానందశతగుణంబు మనుష్యగంధర్వానందంబగు, నిదియాదిగా
బ్రహ్మానందపర్యంతం బానందంబులు శతగుణాధికంబులైయుండు,నా

బ్రహ్మానందశతంబు విష్ణ్వానందంబు నావిష్ణ్వానందశతంబు రుద్రానందం
బగు, నారుద్రానందశతంబు సర్వకారణుండైన యీశ్వరున కానందం
బగుఁగారణాత్మోపలక్ష్యుండును బరమాత్ముండును సత్యచిన్మాత్రరూ
పుండును నగు శివునకు భూమానందంబు స్వాభావికంబైయుండు,నీక్ర
మంబుననే యందఱికిని జ్ఞానంబు నుత్తరోత్తరాధిక్యంబు వహించు
మఱియును.

తే॥ స్కంధశాఖాదిభేదమై కానుపించు
వృక్షమునుబోలె గదాద్రిభేదకలన
నుప్పసిచానువర్తన నుచితసరణి
శివుఁడెవర్తించు నన్యంబు చెప్పలేదు 311

సీ॥ విశ్వాధికత్వంబు వెలయ రుద్రునకును
కారణంబైనశంకరునకెపుడు
పూనిచెప్పనివారు దానవులగుదురు
వ్యవహారదృష్టిచే శివుని భిన్న
ముగఁజెప్పితినిగాని ము న్నొకవస్తువే
ప్రామాణ్యదృష్టిచేఁ బ్రాజ్ఞులార!
పరుఁడితఁడంచును బరుఁడుగాఁడితఁడంచు
వాదించుకుమతు లుర్వరను రుద్రుఁ
డధికుఁడని చెప్పరెందు,జన్మాంతరముల
శ్రుతులు స్మృతులును జూచి విశ్రుతముగాఁగ
కర్మమొనరించుపుణ్యు లుత్కృష్టతాత్మ
బోధచేతఁ బ్రమాణవిస్ఫురణచేత॥ 312

తే। రుద్రుఁ బరుఁగా వచింతురు భద్రమతిని
[illegible]జ్ఞస్వయము తా ముక్తిదుండౌను శంకరుండు)
అమరులందఱు ముక్తిదులగుదురెప్పుడు
ఘనత సోపానమార్గంబు (ననుసరించి) 313

మ॥ అటులౌటన్ సకలామరప్రతతిపై నాస్తికివర్జించి యా
నిటలాక్షున్ భవమోచకుం గొలువనౌ, నీరంబు గిన్ మూలనం
ఘటితం(బై నఁబలాశి) శాఖలు రుచిం గన్పట్టులీలన్ మహో
త్కటమాహాత్మ్యప్తివహిం(త్రు దేవతలు తాన్ ధ్యానింపనయ్యీశ్వరున్)
(తే॥ జ్ఞాన మానంద మవ్యయ మైనయట్టి
బ్రహ్మము వికల్పరహితమై పరఁగుననుచు
నెవరుచూతురో వారు జీవించికూడ
ముక్తులగుదురు సంశయము లేక నేల) 315
తే॥ భువి ననామరూపాత్ముఁడౌ శివున కెపుడు
శివమహాదేవశంకర శ్రీమహేశ
రుద్రసత్పరబ్రహ్మాదిరూఢనామ
కములఁగల్పించెనిమ్మాయ యమితముగను॥ 316
తే॥ విష్ణునారాయణాదికవిమలనామ
కములుపరమేశునందు యోగానుగతిని
బలుకఁబడుఁగాని ముఖ్యతఁ బలుకఁబడవు
తన్మహత్త్వంబువర్ణింపఁ దరమె జగతి॥ 317
సీ॥ తవిలి యమూర్తియౌ శివమూర్తియే ధ్యేయ
యగు నుపాసకులచే,నదియు నెట్టి
దనినఁ ద్రినేత్రయు ఘననీలకంఠయు
సోమార్ధమౌళి విశుద్ధకాంతి
వామార్ధగౌరియు వరదాభయపరశ్వ
ధహారిణరమ్యహస్తప్రశస్త
వరపరానంద సంవర్ధితామోదకృ
త్తాండవాస్పదయును దక్షిణాభి
ముఖయు గుణమూర్తులగుచును ముఖ్యులైన
బ్రహ్మహరిరుద్రమూర్తుల భావమందు

ధ్యేయయగుచును భక్తివిధేయయగుచు
భుక్తిముక్తులొసంగును భూరికరుణ॥ 318

తే॥ సర్వమూర్తివిహీనుండు సర్వభూత
కర్తయగుపరశివునకుఁ గలుగుపరమ
మూర్తి యిదియంచు నిత్యమై పొసఁగు శ్రుతులు
పలుకుచుండెడు నెప్పుడుఁ బ్రాజ్ఞులార! 319

వ॥ తప్తాయఃపిండం బగ్నిసమానంబైనయట్లు రుద్రమూర్తియుఁ బరమూర్తితో సమానయగు,విష్ణ్వాదిమూర్తులన్నియు వ్యవధానంబులగుటఁ బరమూర్తితో సమానంబులుగావు, పరతత్త్వంబునకు నామంబులగుతచ్ఛబ్దపరశబ్ద బ్రహ్మశబ్దంబులు త్రిమూర్తులలోన రుద్రునకవ్యవధానంబులఁ బయియుండు, నానామంబులే విష్ణ్వాదిదేవతలకుఁ బరతత్త్వారోపణంబుచేసిన నామంబులయియుండుఁ,బరునితోడఁ బ్రత్యాసక్తిచేత రుద్రునియందు ముఖ్యంబులయియుండుఁ,బరునితోడ వ్యవధానంబుగలుగుట నన్యదేవతలయందు ముఖ్యంబులుకావు,తత్పరమూర్తి ప్రసాదంబువలనఁ బరతత్త్వపరిజ్ఞానంబుసిద్ధించును,బరతత్త్వం బందఱికిని స్వరూపంబైయుండియుఁ దన్మూర్తిప్రసాదంబు లేమిఁ బ్రకాశించదు,తత్ప్రసాదంబును ధ్యానాదులంగాని యన్యోపాయంబున లభించ, దన్నాదిభోజనంబునంగాని క్షుధనివర్తించని తెఱంగున మూర్తిప్రసాదంబునంగాని తత్త్వము ప్రకాశింప,దట్లగుట నందఱికిని మూర్తియే భోగమోక్షఫలప్రదయగు,మీరును మహాభక్తి నమ్మూర్తి భజింపుఁ"డని సూతుండమ్మహర్షుల కిట్లనియె. 320

శా॥ చండాఘౌఘమహాటవీదహన విస్ఫారోగ్రవైశ్వానరా
ఖండజ్వాలసమాననామ! త్రిజగత్కల్యాణధామా!మహో
ద్దండాఖండలతుండతుండనిభ దోర్దండా! వటాధక్షితా!
కాండాకారకృతాబ్జలోచన!మరుత్కాండావనప్రక్రియా!॥ 321

క॥ సర్వామరేంద్రవందిత! సర్వగ! కౌలగానివంశజనికోటయ్యా
ఖర్వామనస్స్ఫుటకైరవ శర్వేందుసమానరూప! భసితవిలేపా!

మాలిని. శమనమదవిదారీ! సంయమీంద్రోపకారీ!
సమధికసుఖరూపా! శాంతజన్మాదితాపా!
విమతదనుజనాశా! వేదవేద్యప్రకాశా!
అమితసుఖసముద్రా! యంచితజ్ఞానముద్రా!॥ 323

గద్య

ఇది శ్రీమద్దక్షిణామూర్తికటాక్షవీక్షాసంప్రాప్తోభయభాషాకవిత్వవై
భవ సచ్చిదానందాఖండస్వరూప రాజయోగానందానుభవ
శ్రీమదుత్తరశైవసిద్ధాంతప్రబోధిత షట్స్థలాధ్వానుగతపర
మశివైక్యబోధావిశేషమనీషా ప్రభవ సకలవిద్యాని
ధాన విరచితశివభక్తివిధాన కొప్పరాజనంతామా
త్యపౌత్ర లింగనార్యపుత్ర సుజనవిధేయ నర
సింహనామధేయ ప్రణీతంబైన శ్రీమ
త్స్కాందపురాణోక్త సూతసంహితా
ప్రసిద్ధ యజ్ఞవైభవఖండపూర్వభా
గంబను. చతుర్థాశ్వాసము.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా బెల్లపురవల రాఘవేంద్రరావు బహద్దూర్,
జాగిరిదారుగారు, నవాబుపేట.

ఈనెల సొమ్ముచెల్లించిన చందాదారులు.

1 వేమూరు చెంచుకృష్ణయ్యగారు, కాకవరం.

2 హిందూయువజనసంఘము, సికింద్రాబాదు

3 కాకుమాను సూర్యనారాయణగారు, గుంటూరు.

4 పన్నాల బుచ్చిరామయ్యగారు, గుంటూరు.

5 కంభం నాగేశ్వరావుగారు పోలీసుసబిన్స్పెక్టరు, తెనాలి.